
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 22 అక్టోబర్ 2025 10 పేజీలు

# ఇరకాటంలో మంత్రి అడ్లూరి

- కంట్లో నలుసులా మారిన జగిత్యాల నియోజకవర్గం
- కాంగ్రెస్ పార్టీకి పట్టాదారులం మేమే అంటున్న మాజీ మంత్రి
- నియోజకవర్గ అభివృద్ధికి అధికార పార్టీతో కలిసి నడుస్తా అంటున్న ఎమ్మెల్యే
- విడవమంటే పాముకు కోపం... కరవమంటే కప్పకు కోపం
- అయోమయంలో కార్యకర్తలు



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలతో జగిత్యాల నియోజకవర్గం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఇరకాటంలో పెడుతుంది. ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డిల మధ్య వార్ చిలికి చిలికి గాలివానలా మారి రోజుకో సమస్య తలెత్తుతుండగా ఆ అంశాలు మంత్రికి కంట్లో నలుసులా మారి ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఓ వైపు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి మరో వైపు అభివృద్ధి కోసం అధికార కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తున్నా (మిగతా 2లో)

# కారును ఢీకొన్న బైక్ - ఇద్దరు మృతి

**సూర్య గంగాధర**

కారును బైక్ డి కొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గంగాధర ఎస్సై వంశీ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గంగాధర మండలం కొండన్న పల్లికి చెందిన తొర్రికొండ మల్లయ్య అలియాస్ రాజమల్లు (55)తండ్రి కొమురయ్య సంవత్సరాలు కరీంనగర్ నుండి తన స్వగ్రామమైన కొండన్న పల్లికి కారులో తన భార్య, అతని మేన త్తతో కలిసి వస్తుండగా (మిగతా 2లో)





## ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం
# ఉచితంగా ఇసుక అందిస్తుంది



- లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య, రాయికల్** 2లో

## ఘనంగా పోలీసు అమరవీరుల
# సంస్మరణ దినోత్సవం

- ఫ్లాగ్ డే సందర్భంగా పోలీసు అమరుల త్యాగాలకు నివాళులు
- పోలీసు అధికారుల ప్రాణత్యాగం గుర్తుచేసుకున్న అధికారులు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి** 2లో



## సింగరేణి బొగ్గు కోసం 444 ఎకరాల
# భూ-సేకరణకు ప్రతిపాదనలు

- రాజాపూర్ గ్రామం తొలగింపు కూడా.....
- ఓసీపీ-2 విస్తరణ కొరకు....



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 విస్తరణ ప్రాజెక్టుపై దృష్టి సారించింది . ఇప్పటికే రామగిరి మండలం రాజాపూర్, బుధవారం పేట గ్రామంలో 88 ఎకరాల భూసేకరణ పూర్తయింది. దీంతో మరో పదేళ్ల జీవితకాలం ఓసీపీ-2 కు పెరిగింది. ఈ క్రమంలో మరింత ముందుస్తూ చర్యలో భాగంగా 444 ఎకరాల భూసేకరణకు సింగరేణి యాజమాన్యం (మిగతా 2లో)



# ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**- ఫ్లాగ్ డే సందర్భంగా పోలీసు అమరుల త్యాగాలకు నివాళులు - పోలీసు అధికారుల ప్రాణత్యాగం గుర్తుచేసుకున్న అధికారులు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద 'ఫ్లాగ్ డే' కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ అధ్యక్షత వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ "పోలీసుల త్యాగం మరువ లేనిది. ప్రజలు పండుగలు జరుపుకుంటున్న సమయంలో కూడా పోలీసులు విధుల్లో నిమగ్నమై ప్రజల భద్రత కోసం పనిచేస్తారు.



అవసరమైతే ప్రాణాలను సైతం అర్పిస్తారు" అని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అన్ని పోలీసు అమరవీరులకు ఆమె నమస్సుమాంజలి తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఒకప్పుడు నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా ఉండేదని, అక్కడ విధి నిర్వహణలో 47 మంది పోలీసు అధికారులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. "వారి త్యాగాల ఫలితంగానే మనం నేడు ప్రశాంతంగా జీవిస్తున్నాం. దేశవ్యాప్తంగా 191 మందికి పైగా పోలీసు సిబ్బంది అమరులయ్యారు ౹ వారి త్యాగాలు ఎప్పటికీ వృధా కావు," అని పేర్కొన్నారు. "అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని శాంతి భద్రతలు కాపాడటానికి కట్టుబడి ఉన్నాం. పోలీస్ శాఖ



ఎల్లప్పుడూ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటుంది. అక్టోబర్ 31 వరకు పలు కార్యక్రమాలను నిర్వహించి వారికి స్మారకంగా నివాళులు అర్పిస్తాం" అని అన్నారు. అనంతరం సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. అధికారులు, పోలీసు సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు వెంకటరమణ, భీం రావు, పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కమిషనర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని తగిన పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# ఇరకాటంలో మంత్రి అడ్లూరి.....!

***(మొదటి పేజి తరువాయి)***

అంటున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇద్దరు ఒకే పార్టీలో ఉన్నా ప్రతిపక్ష నాయకుల కంటే ఎక్కు వగా విమర్శించుకోవడం ఇటు పార్టీ కార్య కర్తలకు అటు మంత్రి అడ్లూరికి మింగుడు పడని సమస్యగా మారింది. మాజీ మంత్రితో ఉన్న సాన్నిహిత్యం వైపు మొగ్గు చూపాలా లేక ఎమ్మెల్యే గా గెలిచి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డితో కలిసి నడుస్తా అంటున్న ఎమ్మెల్యే వైపు నిలవాలా అర్థం కాని అయోమయ పరిస్థితులను మంత్రి అడ్లూరి ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు అయో మయానికి గురవ్ఱతుండగా ఇక్కడి సమస్యలు ఎవరికి సర్ది చెప్పలేక విడువమంటే పాముకు కోపం కరవమంటే కప్పకు కోపం అన్న చందం గా జగిత్యాల నియో జకవర్గం మంత్రి అడ్లూరిని ఇబ్బంది పెడుతుంది. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా. సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి పై గెలుపొందిన సుమారు 8 నెలలకు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరా రు. రాత్రికి రాత్రి జరిగిన ఈ సంఘటన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డిని కోలుకోలేని దెబ్బ తీసింది. ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పార్టీలోకి రాకముందు ఏకచత్రాది పత్యంగా ఉన్న జీవన్ రెడ్డి ఇమేజ్ ఎమ్మెల్యే పార్టీలో చేరిన తర్వాత బీటలు వారిపోయింది. అప్పటి నుండి జీవన్ రెడ్డి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటు న్నారు. ఈ క్రమంలో పలుసార్లు ప్రెస్ మీట్లు పెట్టి ఎమ్మెల్యేను మాజీ మంత్రి ప్రత్యక్షంగానే విమర్శించారు. కొన్నిసార్లు స్పందిం చిన ఎమ్మెల్యే మాజీ మంత్రి విమర్శలను తిప్పికొట్టారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య పంచాయతీ మంత్రి అడ్లూరి వద్దకు చేరింది. ఎమ్మెల్యే అంతగా స్పందించనప్పటికీ జీవన్ రెడ్డి మాత్రం తరచు మంత్రిని పలు సందర్భాల్లో నిలదీశారు. ఇలా జగిత్యాల రాజకీయం రోజుకో మలుపు తిరుగు తున్న తరుణంలో ఆలయాల ధర్మకర్తల నియామకాలు మరోసారి ఇద్దరి మధ్య చిచ్చు పెట్టినట్టయ్యింది. ఆ సెగ మంత్రి అడ్లూరికి తగిలింది. ఇటీవల జగిత్యాల రూరల్ మండలం పొలాస శ్రీ పొలాస్తేశ్వరాలయం ధర్మకర్తల ప్రమాణ స్వీకారం కాగా ఎమ్మెల్యే ముఖ్య అతిథి గా హాజరయ్యారు. మరునాడు మాజీ మంత్రి జీవన్ రెడ్డి వెళ్లి స్థానికేతరులకు ధర్మకర్తలుగా అవకాశం ఎలా ఇచ్చారు అని నిలదీశారు. ఈ విషయం పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తా అన్నారు. ఈ సంఘటన మరువక ముందే బీర్పూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ పాలకవర్గంలో బి ఆర్ ఎస్ నాయకులకు అవకాశం ఇచ్చారని ఆరోపిస్తూ మంత్రి అడ్లూరిని సోమవారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో కలిసి మేం కాంగ్రెస్ పార్టీ పట్టాదారులం కౌలుదారులం కాదని, కాంగ్రెస్ కార్యకర్తలను ఎందుకు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా మమ్మల్ని హలాల్ చేయడం ఎందుకు ఒకేసారి జట్కా కొట్టండని జీవన్ రెడ్డి మంత్రి తో చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చానీ యంశంగా మారాయి. ఈ క్రమంలో ఎటూ తేల్చుకోలేని మంత్రి అడ్లూరి కంట్లో నలుసులా మారిన జగిత్యాల నియోజకవర్గం సమస్యను పార్టీ అధిష్టానం కలుగజేసుకుంటేనె సద్దుమనుగుతుందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి

# సింగరేణి బొగ్గు కోసం 444 ఎకరాల భూ-సేకరణకు ప్రతిపాదనలు

***(మొదటి పేజి తరువాయి)***

పెద్దపల్లి కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించారు. గతంలో 705 ఎకరాల భూసేకరణ అనివార్య కారణాలవల్ల రద్దు అయిన విషయం విధితమే. కాగా ఈసారి 444 ఎకరాల భూమిని సేకరించాలని, ప్రాజెక్టు జీవిత కాలం పెంచేందుకు పూర్తిస్థాయిలో యజమాన్యం చర్యలు చేపట్టింది. సుమారు 30 ఎకరాల్లో రాజాపూర్ గ్రామ గృహాలు ఉన్నాయి. మిగతా 410 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.

**- కొత్త నిర్మాణాలు కాకుండా శాటిలైట్ ఇమేజ్ లు:-**

రాజాపూర్ గ్రామం ను సింగరేణి యాజమాన్యం తీసుకోనుంది. దీంతో ముందు జాగ్రత్తగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో శాటిలైట్ ఇమేజ్ లను తీశారు. ఎక్కడ ఏ ప్రాంతంలో ఎన్ని నిర్మాణాలు ఉన్నాయి! ఇందులో క్లియర్ గా కనిపిస్తుంది. ఇప్పటివరకు భూసేకరణలో పలు గ్రామాల్లో నూతనంగా అనుమతి లేకుండా నిర్మించిన గృహాలతోనే ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపట్టారు. దీనికి తోడు గ్రామపంచాయతీలో ఎన్ని గృహాలు ఉన్నాయి! వాటి వివరాలు రికార్డులు అధికారులు ముందస్తుగానే సేకరించారు. రాబోయే కాలంలో నూతన గృహాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వద్దని కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తుంది. పంచాయతీ అధికారులు నూతన నిర్మాణాలు వద్దని హెచ్చరించిన, నోటీసులు జారీ చేసిన, సుమారు 50 కి పైగా రాజాపూర్ లో నూతన గృహాల నిర్మాణం జరిగినట్లు తెలిసింది.




**444 ఎకరాల భూసేకరణ కు రిక్వేషన్ ఇచ్చాం:-**
**-నరేంద్ర సుధాకరరావు, ఆర్జీ-3 జీ.ఎం**



-ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 విస్తరణ కు 444 ఎకరాల భూసేకరణకు జిల్లా కలెక్టర్ కు రిక్వేషన్ ఇచ్చాము. రాజాపూర్ గ్రామాన్ని తీసుకుం టాము. అక్రమ కట్టడాలు నిర్మించవద్దు, నష్టపరిహారం రాదు. కలెక్టర్ ఆదేశాలతో శాటిలైట్ ఇమేజ్ లు తీశారు. ఓసీపీ-2 కు మరో 20 ఏళ్ల జీవితకాలం పెరుగుతుంది. 20 వేల లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ ఉంది. ఇది తీస్తే 300 మిలియన్ టన్నుల బొగ్గు వస్తుంది. ఓసీపీ-2 కు భారీ భవిష్యత్తు ఉంది.



# ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుంది

**సూర్య, రాయికల్**

ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని,రవాణా కూలీల వేతనాలు మాత్రం లబ్ధిదారులు చెల్లిస్తే ఇసుక ఉచితంగా సమకూరుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.రాయికల్ మండలంలోని సింగరావుపేట,శ్రీరాం నగర్,ఇటిక్యాల గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు,అంగన్వాడీ,గ్రామ పంచాయతీ, హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరావుపేట్ లోని ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన లబ్ధిదారులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు మొదలు పెట్టని వారు ఉన్నట్లయితే వారిని వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు.ఇంటి నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూ రు అయ్యాయని ఎన్ని గ్రౌండ్లింగ్ వరకు వచ్చాయని ఎన్ని స్లాబ్ దశకు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు.మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారికి సెర్ప్, ద్వారా రుణాలు మంజూరయ్యేలా చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని,రవాణా కూలీల వేతనాలు మాత్రం లబ్ధిదారులు చెల్లిస్తే ఇసుక ఉచితంగా సమకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. శ్రీరాం నగర్ లోని అంగన్వాడీ,గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) నిధుల ద్వారా మంజూరై, నూతనంగా నిర్మిస్తున్న పనులను ఆయన పరిశీలించారు.అంగన్వాడీ, గ్రామ పంచాయతీ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదేవిధంగా త్వరగా పనులు పూర్తిచేయాలనీ అధికారాలకు సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులను పరిశీలించి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ,అదేవిధంగా నాణ్యతలోపం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు.నిర్మాణ పనులు పూర్తిచేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్,ఈఈపిఆర్ లక్ష్మణ్ రావు,జిల్లా హౌసింగ్ పిడి ప్రసాద్,తహసిల్దార్ నాగార్జున,ఎంపీడీవో చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# కారును ఢీకొన్న బైక్ ఇద్దరు మృతి

***(మొదటి పేజి తరువాయి)***

కొండన్నపల్లి శివారులో వెనక నుండి జగిత్యాల వైపు వెళ్తున్నా ద్విచక్ర వాహనం టీఎస్ 08జి డబ్ల్యూ 2730 డ్రైవ్ చేస్తున్నటువంటి ఉత్తరప్రదేశ్ కు చెందిన ఇమ్రాన్ షాప్ జబ్బర్షా ,వయస్సు 30 సంవత్సరాలు అతి వేగంగా వచ్చి కారుని వెనుక నుండి ఢీకొట్టగా కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టుకు బలంగా ఢీకొట్టడం వలన కారు డ్రైవ్ చేస్తున్నటు వంటి మల్లయ్య తలకి తీవ్ర గాయమై మృతి చెందడం జరిగింద న్నారు. బైక్ డ్రైవర్ ఇమ్రాన్ షా కి కూడా తలకి తీవ్ర గాయాలు అవ్వడం వలన అతడు కూడా మృతి చెందడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించిన "అల్ఫోర్స్" డాక్టర్ వి. నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పాల్గొని అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పోలీసుల సేవలు సమాజ అభివృద్ధికి వెన్నెముకవంటివి. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజల రక్షణలో పోలీసులు విశిష్ట సేవలు అందిస్తున్నారు" అని పేర్కొన్నారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ అలాంటి కుటుంబాలకు అండగా ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వివిఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 22 అక్టోబర్ 2025 3


# యాదవులకు కార్పొరేషన్ పదవి ఇవ్వాలి

**- జిల్లా కన్వీనర్ సొగాని కొమురయ్య యాదవ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాష్ట్ర జనాభాలో రెండవ స్థానంలో ఉన్న యాదవులకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని సిరిసిల్లలో జరిగిన యాదవ సంఘ సమావేశం తీర్మానించింది. ఉమ్మడి జిల్లా నుండి ప్రాతినిధ్య వాయిస్తున్న ఏటి యాదవ్ కు కార్పొరేషన్ పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన యాదవ సంఘం సమావేశంలో పలువురు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. అనంతరం విలేకరులతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ సొగాని కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవులు ఆర్థికంగా ఉన్నప్పటికీ రాజకీయంగా వెనుకబడిపోయారని వారందరినీ చైతన్య పరిచేందుకు ఈనెల 24 శుక్రవారం రోజున




ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయ చైతన్య శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి యాదవుడు రాజకీయంగా ముందుకు రాదలచినవారు ఇట్టి శిక్షణకు హాజరుకావాలని కోరారు. రాష్ట్ర జనాభలో ముదిరాజుల తర్వాత రెండవ స్థానంలో ఉన్న యాదవులకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ పదవులు అప్పజెప్పాలని కోరారు. యాదవ సంఘం మహాసభ జిల్లా అధ్యక్షుడు కేటీ యాదవ్ సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొంటున్నందున అతనికి కార్పొరేషన్ పదవి ఇవ్వాలని కోరారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా నియామకమై మొదటిసారిగా సిరిసిల్లకు వచ్చిన కొమురయ్యను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మహాసభ జిల్లా అధ్యక్షులు ఏటి జడల రవీందర్,వీరవేనీ మల్లేష్, జగ్గాన్ని మల్లేష్, బత్తుల మహేందర్, గుబ్బల మల్లేష్,హసం మల్లేశం, మాసం భాస్కర్, కృష్ణ కాంత్,ఆరుట్ల రాములు, పలుమర్ల మల్లేశం, చెవుల మల్లేశం,బైకని వేణుగోపాల్, మారవేణి మల్లేష్,పెరుగు పరుశరాములు,నక్క కొమురయ్య,బిపేట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటి ఎన్నిక

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంలో సిఐటియు అనుబంధ సంఘామైన భవన నిర్మాణం కార్మిక సంఘం మంగళవారం సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ హాజరైనారు నూతన కార్యవర్గం ఎన్నికలో అధ్యక్షులు, పొత్తూరి చిన్న రాజాం, కార్యదర్శి మాచర్ల రవి, కోశాధికారి నల్మెట శంకర్, ఉపాధ్యక్షులు న్యాత మోహన్ తుడుం రాజయ్య, గౌరవ సలహదారులు, కమిటిసభ్యులుగా గుర్రం రాజేశం మాలవత్ రమేష్, రామావత్ లింగం, కాముటం రాజు,నునవత్ గోపి,భూక్యా వెంకట్,మల్లారపు దేవయ్య, చంద్ర య్య,బుస రాజాం,గంగిపల్లి అంజయ్య,కట్కూరి రాజు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్టు మల్లారపు అరుణ్ కుమార్ ప్రకటించారు సందర్భంగా మాట్లాడుతు...సంఘం బలోపేతం కోసం అందరం కృషి చెయ్యాలని అన్నారు కార్మికుల హక్కులకై పోరాటం చేస్తామని అన్నారు వెల్ఫేర్ బోర్డులో డబ్బులను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తున్నాయన్నారు కార్మికులు హక్కులు కలరస్తూన్నా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వలా తిరును ఎండాకడుతూ కార్మికులు హక్కులు సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు గుంటుకు నరేందర్,ఇసంపెల్లి రాజేల్లయ్య,సభ్యులు దేవయ్య శంకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## సుతారి వృత్తి అభివృద్ధి కోసం కృషి చేస్తాం

**- సుతారి సంఘం నూతన కార్యవర్గం**

**సూర్య బోయినపల్లి.**



విలాసాగర్ గ్రామ భవన నిర్మాణ సుతారి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడిగా గజ్జెల బాబు, ఉపాధ్యక్షుడిగా దోమకొండ కిరణ్, కోశాధికారిగా బొడ్డు శంకర్ ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు గ్రామ అభివృద్ధి, సుతారి వృత్తి అభివృద్ధి కోసం కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు,గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మర్చిపోలేము

**- జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే**

**సూర్య చందుర్తి**



పోలీస్ అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోలేమని, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్ పి మహేష్ బి గితే అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగాచందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలోని అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం రోజున ఎస్పీ మహేష్ బిగితే నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ ప్రతినిత్యం ప్రజల రక్షణ కోసం, కర్తవ్యదీక్షలో ప్రాణ త్యాగాలు చేసిన యోధుల సేవలు ఎంతో స్పూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై రమేష్ తో పాటు జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా కృష్ణ కాంత్ యాదవ్

**- జిల్లా అధ్యక్షుడు ఏటి యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న దోమకొండ కృష్ణకాంత్ యాదవ్**

**సూర్య గంభీరావుపేట**



అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ను నియమించారు. ఇటీవలే మండలంలోని అన్ని గ్రామాల యాదవ సంఘం సభ్యులచే మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అఖిల భారత యాదవ మహాసభ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు అన్న బోయిన తిరుపతి యాదవ్ (ఏటి యాదవ్ ) మంగళవారం సిరిసిల్ల లో గంభీరావుపేట మండల అధ్యక్షుడిగా దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ ను ఏకగ్రీవం చేస్తూ నియామక పత్రం అందించారు. దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ నియామకానికి సహకరించిన జిల్లా మండల నాయకత్వానికి యాదవ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవ సంఘాల కన్వీనర్ సొగాని కొమురయ్య యాదవ్ రాష్ట్ర నాయకులు వాసం మల్లేశం యాదవ్ వీరవేణి మల్లేష్ యాదవ్ పెద్ద వేణి వెంకట్ యాదవ్ మాజీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చెవుల మల్లేశం యాదవ్ మండల కోశాధికారి గొడుగు దేవయ్య యాదవ్ మండల ఉపాధ్యక్షులు చేకూటి మహేష్ యాదవ్ ఎలుక మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధుల జీవితాల్లో దీపావళి వెలుగులు

**- వృద్ధుల మోముల్లో చిరునవ్వులు పూయించిన ఆశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్**

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో అనాదలు, వృద్ధు లు వికలాంగులకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న "మా అనాధ వృద్ధాశ్రమం" మరో సారి దాతృత్వాన్ని చాటుకుంది. కుటుంబ సభ్యుల నిరాధారణకు లోనై మా వృద్ధాశ్రమం లో అనాధలుగా కాలం వెళ్ళదీస్తున్న దీనుల కళ్ళల్లో కాంతులు నింపింది. సోమవారం దీపావళి పర్వదినం సందర్భంగా నంది అవార్డు గ్రహిత,ఆశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ వృద్ధులతో కలిసి దీపావళి వేడుకలు నిర్వహించారు. వృద్ధులతో బాణా సంచాలు, కాకర వత్తులు కాల్చి, వృద్ధుల మోముల్లో చిరునవ్వులు పూయించారు. వృద్ధులకు మిఠాయిలు తినిపించి వృద్ధులకు సంతోషాన్ని పంచారు.

## ముగిసిన వాలీబాల్ క్రీడలు

**- క్రీడాకారులకు బహుమతుల ప్రధానం**

**సూర్య వేములవాడ**



నూకలమర్రిలో జరిగిన గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ పెండ్యాల తిరుపతి, వేములవాడ రూరల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొత్తూరి నరేష్ హాజరైయ్యారు. మొదటి బహుమతి సాధించిన జట్టుకు దొంతుల సంజీవ్ 3,000 అందజేశారు. రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు 2,000 మాజీ సర్పంచ్ పెండ్యాల తిరుపతి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోర్ మోటర్లు ప్రారంభం

**- ఎంపీ నిధులతో మంజూరైనా మోటార్లను ప్రారంభించిన బిజెపి మండల అధ్యక్షుడు కోడ రమేష్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని బీసీ కాలనీ డబల్ బెడ్ రూమ్, గాంధీ విగ్రహం వద్ద కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నిధులతో మంజూరైన రెండు బోర్ మోటార్లను మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ప్రజల తాగునీటి సమస్య కొరకు బోర్లు మోటర్లు మంజూరు చేసిన బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్, నాయకులు గంట అశోక్ నాగరాజ్ గౌడ్ సర్వోత్తమ్ కిషన్ రావు డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ నర్సింలు నరేష్ స్వామీ హన్మాడ్లు రాజేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ -పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శ

**సూర్య జగిత్యాల**

విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే ను జిల్లా లో ఘనంగా నిర్వహించారు. పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద ఎస్పీ అశోక్ కుమార్, పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శస్త్ర" చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు,సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజం కోరుకునేది శాంతి, స్థిరత్వం,అభివృద్ధి అని పోలీస్ జవాన్ ల త్యాగాల ద్వారా ఎన్నో





దశాబ్దాలుగా సమాజం లో ప్రతి ఒక్కరికి రక్షణ కల్పిస్తూ , సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో ,సేవాతత్పరత తో పని చేస్తుందన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డే ను ఘనంగా నిర్వహిస్తోంది. అమర వీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల లో పోలీసు అమర వీరుల సంస్మరణ కార్యక్రమాలు, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా 21 నుండి 31 అక్టోబర్ వరకు రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలీ,క్యాండిల్ ర్యాలీ,2k రన్,ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు,ఫోటో, వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విధి నిర్వహణలో అమరులైనటువంటి వారికి వారి కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందిస్తూనే వారికి ఎల్లప్పుడూ సపోర్టుగా పోలీస్ ఆఫీసర్స్, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాద్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఎస్పి లు వెంకటరమణ, వెంకటరమణ, రఘు చంధర్, రాములు , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు లు కిరణ్ కుమార్ ,వేణు, సైదులు, సి.ఐ లు ఎస్.ఐ లు, పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల మధ్య తారు రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య మేడిపల్లి**

మండలంలోని కట్లకుంట, తోబద్రావుపేట్ రెండు గ్రామాల మధ్య తారు రోడ్డు చెడిపోయి అనేక గుంతలు ఏర్పడి బడి పిల్లలకు, ప్రజలకు బస్సు సౌకర్యం కు ఇరు గ్రామాల మధ్య తీవ్ర ఇబ్బంది కాగా ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆది శ్రీనివాస్ రహదారి మరమ్మత్తుల కోసం ఎస్ డి ఎఫ్ నిధుల నుండి ఒక లక్ష రూపాయలు కేటాయించి సోమవారం రోజు తారు రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల ప్రజలు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపతి దామోదర్, గడ్డం నారాయణరెడ్డి, బద్దం రాజేందర్, గడ్డం జలంధర్ రెడ్డి, బద్దం రాజారామ్, కొంద్ర గంగాధర్, దుబక రాజం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పరామర్శ

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రెసి డెంట్ ఏనుగు రమేష్ రెడ్డి పెద్ద కుమారుడు మహేందర్ రెడ్డి లండన్ లో ఇటీవల గుండె పోటుతో మరణించగా మంగళ వారం రోజు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దమ్మన్నపేటలోని రమేష్ రెడ్డి ఇంటికి వచ్చి మహేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న మహేందర్ రెడ్డి చిన్న వయసులో చనిపోవడం బాధాకరమని అన్నారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ భీమారం మండలం ప్రెసిడెంట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, స్థానిక రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మ్యాచర్ కు నోచుకోని మక్కలు

## - ప్రారంభం సరే.. కొనుగోలు ఎక్కడ..?

**సూర్య మల్లాపూర్**



పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు రెండు రోజుల క్రితం వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్క్ ఫెడ్ ఆద్వర్యంలో ప్రారంభమైన మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో పంట ఆరబోసి రోజులు గడుస్తున్న ప్పటికి మ్యాచర్ చూడటానికి నోచుకోకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కురిసిన తేలికపాటి వర్షానికి అరచేతిలో ప్రాణాలు అన్నట్లు అప్రమత్తమైన రైతులు అప్పటికప్పుడు తాడిపత్రి లు కప్పారు. అందుబా టులో లేని రైతుల మక్కలు తడిసి ముద్దాయ్యాయి. కాగా ఈ విజయమై వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ని వివరణ కోరగా కొనుగోళ్లు డిసిఎంఎస్ కు అప్పగిం చారని గన్నిసంచులు రాగానే తూకం చేయను న్నట్లు బదులిచ్చారు. దీంతో ఘనంగా ప్రారంభించిన కొనుగోలు కేంద్రంలో సకాలంలో కొనుగోళ్లు చేపట్టాలని రైతులకు నష్టం కలగకుండా చూడాలని మండల రైతులు కోరుతున్నారు.

# జారి పడి వివాహిత మృతి

**సూర్య పెగడపల్లి**

బాత్ రూం కి వెళ్ళి ప్రమాదవశాత్తు జారిపడి వివాహిత మృతి చెందిన ఘటన మంగళవారం రోజున చోటు చేసుకుంది.మండలం లోని బతికేపల్లి గ్రామానికి చెందిన శ్రీరాం కేతవ్వ వివాహిత అనారోగ్యం కి గురి కాగా తన భర్త సోమవారం రోజున వివాహిత స్వగ్రామం బతికేపల్లి లో దింపి వెళ్ళగా, మంగళవారం రోజున బాత్ రూమ్ కి వెళ్ళి ప్రమాదవశాత్తు కాలు జారిపడి పడిపోగా గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.కాగా మృతురాలికి భర్త ,కూతురు ఉన్నారు.అభం శుభం తెలియని ఆ చిన్నారి బంధువులతో అమ్మ బాత్ రూమ్ లో పడిపోయింది అంటూ చెప్పిన మాటలు వింటూ చుట్టుపక్కల మహిళలు రోదించిన తీరు హృదయాలను కలిచివేసింది. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

# పోలీసు అమరవీరులకు నివాళులర్పించిన

## - భారత్ సురక్ష సమితి నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా మంగళవారం జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలోని అమరవీరుల విగ్రహానికి భారత్ సురక్ష సమితి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ , దేశ భద్రత, సమగ్రత, సమైక్యతకోసం అసువులు బాసినపోలీసు సిబ్బందికి దేశం తరపున అంకిత భావంతో ఘననివాళులు అర్పిస్తున్నం అన్నారు.పోలీసు స్మారకంపై అమరుల పేర్లు 130కోట్ల దేశవాసుల మనోభావాలకు ప్రతీకలు పోలీసు అమరవీరులు ప్రతి రక్తపు బిందువూ దేశ ప్రగతికి బాటలు వేసింది అమరవీరుల త్యాగాల ఫలితంగా మనమంతా ప్రశాంతంగా నిద్రపోతు న్నాం. పండుగల్లో కూడా పోలీసులు నిర్విరామంగా పనిచేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కిన పెల్లి కాశీనాదం, చిట్ల గంగాధర్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, వేముల పోచ మల్లు, నారేందుల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అంజన్న, వేముల దేవరజం, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్ , కొత్తాకొండ బాలన్న, బాషెట్టి ప్రభాకర్, ఎడమల వెంకట్ రెడ్డి,ఒడ్డపెల్లి మురళి, గడసు భుమన్న, కృష్ణ, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు.ఆదివారం గ్రామ శివారులోని అడవి ప్రాంతంలో జూదమాడుతున్నారని సమాచారం మేరకు పోలీసులతో మెరుపు దాడి చేసి జూదమాడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొన్నామన్నారు.వారి వద్ద నుండి 5920/ – రూపాయల నగదు,నాలుగు సెల్ ఫోన్లు, ఒక బైకు స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

# అక్రమ మొరం తరలింపు

## - రెండు ట్రాక్టర్లు..రెండు జేసీబిలు పట్టివేత

**సూర్య మల్లాపూర్**



అక్రమ మట్టి తరలింపుకు పాల్పడు తున్న రెండు జెసిబిలను, ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తహశీల్దార్ రమేష్ తెలిపారు. మల్లాపూర్ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలకు పాల్పడుతుండగా రెండు జేసిబిలు, రెండు ట్రాక్టర్ లను మంగళవారం పట్టుకుని తహశీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు తెలి పారు. అక్రమ తవ్వకాలకు, అక్రమ రవాణాకు పాల్పడినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవని తాసిల్దార్ హెచ్చరించారు. అయితే గత కొంత కాలంగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నప్పటికి ఆలస్యంగా స్పందించినా ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

# మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ బూర్గుల రాజేందర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీమంత్రి జీవన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు.మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. వీరి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నాయకులు బాపురపు నరసయ్య,మహిపాల్ రెడ్డి, పాశం భూమయ్య,షాకీర్,దాసరి గంగాధర్,రాజ రెడ్డి, ఆనందం,రాజేష్,రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 22 అక్టోబర్ 2025 5


# ఘనంగా దీపావళి పండుగ వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో రెండు రోజుల పాటు దీపావళి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం భోగి పండుగ లక్ష్మీ పూజ మంగళవారం కేదారేశ్వర వ్రతాలు భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో జరుపుకున్నారు. వ్యాపారం, వాణిజ్య సంస్థల నిర్వాహకులు షాపులలో, కార్యాలయాల్లో లక్ష్మీ పూజను జరుపుకుని స్వీట్లు పంపిణీ చేశారు. గృహస్తులు కేదారేశ్వర వ్రతం ఉపవాస దీక్షలతో బంధుమిత్రులతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమావాస్యనాడు వచ్చే ఈ దీపావళి వేడుకలు దీప కాంతులతో నిండు పున్నమిని తలపింప చేసింది.





ముంగిళ్లలో ప్రమిదల దీపాలు ఇండ్లు మేడలపై విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఇంటి ద్వారాలను మామిడి తోరణాలు, బంతిపూలతో అలంకరించారు. చిన్న పెద్ద తేడా లేకుండా బాణసంచా కాకర్స్ చుక్కలను విర జిమ్మినట్లు చిచ్చుబుడ్లు, విష్ణు చక్రం తెంపినట్టు విష్ణు చక్రాలు ఒకటేమిటి 100 వాలా లక్ష్మీ బాంబులు, థర్డ్ బాంబులు ఎటు చూసినా కేరింతలు బాంబుల మోతలు ప్రతి ఒక్కరి ఇంట్లో నవ్వుల కాంతులు విరబూసాయి.

చెడుపై సాధించిన విజయంగా నరక చతుర్దశి పురస్కరించుకొని చేసే ఈ పండుగ వేడుకలు ఇంటిల్లిపాదినే కాకుండా దేశమంతా ఆనంద డోలికలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పిందని సందేహమే లేదు. కొత్త అల్లుళ్లతో నూతన వధూవరులకు అత్తింటి వారు కట్న కానుకలు అందించి ఆడపడుచులకు నూతన వస్త్రాలు అందించారు. మార్కెట్లన్నీ బంతిపూలతో పండుగ సామాగ్రితో కలలాడాయి. అమావాస్య రెండు రోజులు ఉండడంతో ప్రజలు ద్విపావళి, లక్ష్మీ పూజలు, కేదారేశ్వరి పూజలు రెండు రోజులు సోమ, మంగళవారాల్లో జరుపుకున్నారు.



## మేర్గు సుగుణమ్మ గుండెపోటుతో మృతి

**- నేత్రదానంకు అంగీకరించిన కుటుంబ సభ్యులు**

**సూర్య - సుల్తానాబాద్**



పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన మేర్గు సుగుణమ్మ (82) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా బాధలో ఉండి కూడా, నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుమారుడు మెరుగు శ్రీనివాస్, మెరుగు యాదగిరి కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ బాధ్యులు అవగాహన కల్పించా రు. పుట్టెడు దుఃఖంలో కూడా సుగుణమ్మ నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు అంగీకరించగా, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యద ర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో మృతురాలి నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో సుగుణమ్మ నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు తరలించారు.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు కోడలు మేర్గు మాధవి శ్రీనివాస్, జ్యోతి యాదగిరి , కూతుర్లు అల్లుండ్లకు,జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్, గాంధీనగర్ మాజీ కౌన్సిలర్ అనుమాల అరుణ బాబూరావు, బిజెపి జిల్లా నాయకులు, సామాజిక వేత్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మాజీ వార్డు సభ్యులు ఆమీర్ శెట్టి తిరుపతి, గాంధీనగర్ యువత పాల్గొని నేత్ర దాతకు నివాళులు అర్పించి కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు. విషాదంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడా నికి నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యుల ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి కృతజ్ఞతలు తెలిపారు.

## బి.ఆర్.ఎస్ నాయకుని తండ్రి వెంకటి మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ బి.ఆర్.ఎస్ నాయకుడు మండలి శంకర్, మండలి శ్రీనివాస్ తండ్రి మండలి వెంకటి(90) సోమవారం రాత్రి మృతి చెందారు. దీపావళి రోజు అకస్మాత్తుగా ఆయన మృతి చెందారు. గుండె పోటు తో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈయన మృతి పట్ల మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, గ్రామ అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్, సందేవేన కుమార్, తదితరులు సంతాపం వెలిబుచ్చారు.

## ఆపద కుటుంబాలకు అండగా నిలిచిన పీపుల్స్ యూత్

**-నిత్యవసర సరుకులు అందించి సేవాభావాన్ని చాటుకున్న యూత్ సభ్యులు**

**- వైద్యం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తాం**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాలువ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల(ఈదురు) శ్రీను, ఎండి అమీనబి నిరుపేద కుటుంబాలకు పీపుల్స్ యూత్ ఆధ్వర్యం లో యూత్ సభ్యులు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కిలోల బి య్యం తో పాటు పప్పు, ఉప్పు, చెక్కర,పాలు,పెరుగు,నూనె,పండ్లు, తదితర రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. పీపుల్స్ యూత్ అధ్యక్షుడు ముస్కు శ్రీకాంత్ మాట్లాడుతూ సమాజ సేవే మా ధ్యేయ ంగా పీపుల్స్ యూత్ ప్రారంభించడం జరిగిందన్నారు.మా యూత్ సభ్యులం దరి సహకారంతో గ్రామంలో ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలకు వి ద్యా, వైద్యం కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అంది స్తామని తెలిపారు. గ్రామంలో బాధిత కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలుస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్న పీపుల్స్ యూత్ సభ్యులను గ్రామ స్తులు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పీపుల్స్ యూత్ అధ్యక్షుడు ముస్కు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ముస్కు రాజు, కోశాధికారి ముస్కు (దండ) రవితేజ,సలహాదారుడు మేడిద జయంత్,యూత్ సభ్యులు ముస్కు రాజేం దర్, అనుముల వంశీ,ఎర్ర అరవింద్ ,ముస్కు వినయ్,మేడిద వినయ్,ఎర్ర హరికృష్ణ,ముస్కు రవితేజ,పెండ్లి సాయికృష్ణ,ముస్కు శ్రీనాథ్,ముస్కు విధాత్,ముస్కు సాయికిరణ్,మేడిద శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీవాసుల ఆధ్వర్యంలో ఘన సన్మానం

**సూర్య పెద్దపల్లి**



పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉండే పలువురు ఇటీవల పలు పదవులను అధిరోహించిన గ్రామంలో కాలనీవాసులు వారిని మంగళవారం ఘనంగా సన్మానిం చారు. టీచర్స్ కాలనీలో నివాస ముండే డొంకెన రవి పెద్దపల్లి జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నియమితులైన సందర్భంగా, అదేవిధంగా పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ కల్చరల్ సెక్రటరీగా నియమితులైన ఎడ్ల మహేందర్, ఈసి మెంబర్గా నియమితులైన బండ లింగారావును కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమ ంలో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అండర్ మేనేజర్ గా పదోన్నతి

**- సన్మానించిన మాజీ సర్పంచ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన అంగూరి వంశీ అండర్ మేనేజర్ గా పదోన్నతి పొందగా గ్రామ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈయన ఆర్జీ-2 డివిజన్ వకీల్ పల్లె గనిలో ఓవర్ మెన్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల అంతర్గతంగా జరిగిన రాత పరీక్షలో ఉతీర్ణు తులై పదోన్నతి పొందారు. ఈయన తండ్రి అంగూరి లింగయ్య సింగరేణిలో రిటైర్డ్ ఉద్యోగి కాగా, తమ్ముడు సురేష్ ప్రస్తుతం అడ్రియాల గనిలో విధు ంలు నిర్వహిస్తున్నారు. అధికారిగా పదోన్నతి పొందిన అంగూరి వంశీ-అమూల్య దంపతులను మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు బాద్రపు ప్రశాంత్, కొప్పుల రవీందర్ రావు, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, సందవేన కుమార్, పబ్బ మొగిలి, బోగే సతీష్, బెజ్జాల రాజయ్య, కెక్కర్ల రమేష్ గౌడ్, అంగూరి లింగయ్య-లక్ష్మి, అంగూరి సురేష్-కళ్యాణి, పాల్గొన్నారు.

## సుందరం ఫౌండేషన్ పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

**-ఫౌండర్ బోనాల**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ గ్రామానికి చెందిన యాదగిరి భాగ్యమ్మ కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు సుంద రం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి మంగళవారం అందజే శారు. జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఇరుగురాల ఓదెలు భార్య లక్ష్మి ఇటీవల అనాం రోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, కామ సంతోష్, మచ్చ రాజేశం, కల్లేపల్లి నర్సింగం, ఇరుగు రాల పోశం, వెంకటి, మధునయ్య, రాజయ్య, కొమురయ్య, రేణుకు ంట్ల మధునయ్య, పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేర్గు సుగుణమ్మ మృతికి నివాళులర్పించిన జిల్లా పద్మశాలి సంఘం

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీనగర్ నివాసి మేర్గు సుగుణమ్మ సోమవారం రాత్రి గుండపోటుతో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రాంమూర్తి, ఉపాధ్యక్షు లు సాయిరి మహేందర్, మండల అధ్యక్షుడు గుండా మురళి, పోపా జిల్లా ప్రధాన కార్యదర్శి సామల రాజేంద్ర ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, సామాజిక వేత్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ లు సుగుణమ్మ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా సుగుణమ్మ కుమా రులు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు, స్థానిక పాత్రికేయుడు మెరుగు యాదగిరి, శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, బీజేపీ నాయకులు గుర్రాల మల్లేశం, మాజీ కౌన్సిలర్ అనుమాల అరుణ బాపు రావు, కాంగ్రెస్ నాయకులు మేడి శ్రీని వాస్, మేడి శ్రీధర్, దాసరి సురేష్, అనుమాల సూరజ్, ఎల్లె శివ, జూపాక కుమార స్వామి లు సుగుణమ్మ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.

## నేటి నుంచి ఎస్.జి.ఎఫ్ క్రికెట్ పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా స్థాయి క్రికెట్ సెలక్షన్స్ పోటీలు ఎస్.జీ. ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఎస్.జీ. ఎఫ్ జిల్లా సెక్రటరీ కనుకుంట్ల లక్ష్మణ్, మంథని జోనల్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్ తెలిపారు. బుధవారం అండర్-17 బాలురు, బాలికలకు, గురువారం అండర్-14 బాలురు, బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. సెంటినరీ కాలనీ లోని జే.ఎన్.టీ.యూ ఇంజనీరింగ్ కాలేజ్ క్రీడా మైదానం నందు ఎంపిక పోటీలు నిర్వహించబడును. కావున ఆసక్తి గల క్రీడాకారులు ఉదయం 9 .00 గంటలకు ఎంట్రీ ఫారంతో రిపోర్ట్ చేయగలరు . ఫోన్ నెంబర్. కె .శ్రీనివాస్ 94403 94743 కు సంప్రదించగలరు.

# పీఠాధిపతి ఆలోచనలకు అనుగుణంగా ఆలయ విస్తరణ

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



వేములవాడలో అక్టోబర్ 19, 20 తేదీలలో శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ తీర్థ మహాస్వామి వారి ధర్మవిజయయాత్ర మహోత్సాహంగా అఖండ భక్తిశ్రద్ధల మధ్య వైభవోపేతంగా నిర్వహించబడిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా జరిగిన శోభాయాత్ర, చంద్రమౌళీశ్వర పూజా కార్యక్రమం, స్వామి వారి అనుగ్రహ భాషణం భక్తులను ఆధ్యాత్మికానందలో ముంచెత్తాయని, మహాస్వామి వారి దివ్యసాన్నిధ్యంతో క్షేత్రం మరింత పవిత్రతను సంతరించుకుందని, ఈ ఆధ్యాత్మిక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన భక్తజన సమూహానికి, ప్రభుత్వాధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు, ఆధ్యాత్మిక వేత్తలకు, విద్యావేత్తలకు, అన్ని వర్గాల ప్రజలకు, దేవస్థాన సిబ్బందికి మరియు బ్రాహ్మణోత్తములకు కృతజ్ఞతలు తెలియజేశారు. స్వామి వారు దేవస్థానంలో కొనసాగుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి, అనేక మూల్యవంతమైన సూచనలు, సలహాలు అందజేసి, అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా కొనసాగించాలనే ఆదేశాలు ఇచ్చారని అన్నారు. స్వామి వారి ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఆర్ అండ్ బి అధికారులు, ఆలయ అధికారులు, సంబంధిత ఉద్యోగులు పాల్గొన్నారు.


ప్రమాదాల పట్ల నిర్లక్ష్యం



# సూర్య " కథనానికి స్పందన

**సూర్య, వీణవంక**

సూర్య ఎఫెక్ట్

' ప్రమాదాల పట్ల నిర్లక్ష్యం' శీర్షికతో సూర్య దినపత్రికలో శుక్రవారం వెలువడిన కథనంపై గ్రామ పంచాయతీ (జీపీ) అధికారులు తక్షణమే స్పందించారు. వీణవంక గ్రామం నుండి లక్ష్మక్క పల్లి, కాపులపల్లి వైపు సాగే ప్రధాన రహదారిలో సోమవారం గ్రామ పంచాయతీ సిబ్బందిని ఏర్పాటు చేసి, రహదారికి అడ్డంగా పెరిగిన కలుపు మొక్కలు, చెట్ల కొమ్మలను తొలగించడానికి చర్యలు చేపట్టారు.

# క్రీడలతో యువత మద్యం, డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లకు దూరం.

## - క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.

**సూర్య, జగిత్యాల**



యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా మానసిక వికాసం జరిగి యువ త డ్రగ్స్ మద్యం లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల ఆ రూరల్ మండలం చల్గల్ గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్లో జీవన్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించే విధంగా భవిష్యత్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రం క్రీడలు ఆటల పట్ల ప్రాధాన్యత ఇస్తుంది అని తెలియజేసే విధంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.టోర్నమెంట్ ఏర్పాటు చేసిన ఆర్గనైజర్స్ బృందాన్ని అభినందించారు. రన్నర్ టీమ్ నిరుత్సాహ పొందకుండా భవిష్యత్ లో విన్నర్ గా మారే విదంగా పోటీలో నిలవాలని అన్నారు.విన్నర్ టీమ్ భవిష్యత్ లో ఇంకా ఎన్నో విజయాలు సాధించే విదంగా పట్టుదలతో కొనసాగాలని అన్నారు.



# తాళ్లపెల్లి లో ఎమ్మెల్యే కవ్వంపల్లి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, ఇల్లంతకుంట.**


మండలంలోని తాళ్లపెల్లి గ్రామంలో గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటానికి క్షీరాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహణ కొరకు గాలిపెల్లి ప్యాక్స్ నుండి తాళ్లపల్లి గ్రామఖ్య సంఘానికి ఇప్పించిన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటానికి తాళ్లపెల్లి మహిళా సంఘం మహిళలు పాలాభిషేకం ఓం సాయి మహిళాగ్రామైఖ్య సంఘం సభ్యులు, వివో సభ్యులు ఎమ్మెల్యే కవ్వంపల్లి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి మహిళా మండలి సభ్యులు మాట్లాడుతూ తాము నిర్వహించాల్సిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గాలిపెల్లి ప్యాక్స్ వారు తీసుకోవడంతో ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ను కలవడం జరిగింది. అందుకు స్పందించిన ఎమ్మెల్యే మహిళలే నిర్వహించాలన్న ఉద్దేశంతో తాళ్లపల్లి ఓం సాయి గ్రామైక్య సంఘానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణను ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా తాళ్లపల్లి ఓం సాయి గ్రామైక్య సంఘం,వివో సంఘం మహిళా సభ్యులందరం కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సింగిరెడ్డి మాధవి, ఉపాధ్యక్షులు ఎలుక ఇందిరా, కార్యదర్శి ఎలుక బాలమణి, సహాయ కార్యదర్శి బట్టు సంతోష, కోశాధికారి అబ్బు ఉమా, మండల కాంగ్రెస్ నాయకులు ఎలుక రామస్వామి, ఏఎంసి డైరెక్టర్ తిరుపతి గౌడ్, కాంగ్రెస్ నాయకులు బోడ కమలాకర్ రెడ్డి, మాదుగుల మహేందర్ రెడ్డి, గుర్రం ఆదిరెడ్డి, జెరిపోతు చంద్రయ్య, సింగిరెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఘనంగా దీపావళి వేడుకలు..

## - వ్రతాలతో పూజలు చేసిన మహిళలు..

## - టపాసులు కాల్చిన చిన్నారులు యువకులు.

**సూర్య, రామడుగు**



దీపావళి పండుగను పురస్కరించుకుని సోమ మంగళవారం రోజున రామడుగు మండలంలోని గోపాల్రావుపేట గుండి వెదిర వెలిచాల దేశరాజుపల్లి తిరుమలాపూర్ లక్ష్మీపూర్ తో పాటు అన్ని గ్రామాలలో దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలలో వ్రతాలతో పూజలు నిర్వహించుకున్నారు. రాత్రి వేళలో గ్రామాలలో టపాసుల సందడితో చిన్నారులతోపాటు యువకులు పెద్దలు కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చి సంతోషంగా గడిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ...

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన ఇటీవల కే డి సి సి డైరెక్టర్ గజ్జల ఆనందం గుండెపోటుతో ఇటీవల మరణించగా వారి కుటుంబ మంగళవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పరామర్శించారు వారి కుటుంబానికి భరోసా కల్పించారు. వారి వెంట మండల బిఆర్ఎస్ నాయకులు సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి, జిల్లా మాజీ కోఆప్షన్ చాంద్ పాషా, బంజారా జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అందే సుభాష్, తాజా మాజీ సర్పంచ్ కరుణ రంజిత్ , గ్రామ శాఖ గొల్లపెల్లి రాజు, ఉమ్మడి జిపి గ్రామ శాఖ అధ్యక్షులు, ఉమ్మడి జిపి తాజా మాజీ సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎలగందుల చిరంజీవి ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



అనారోగ్యంతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ మిత్రులు ముందుకు వచ్చారు. రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన తీగల స్వామి ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న బేగంపేట గ్రామ జడ్పీహెచ్ఎస్ 2000-01 10వ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. విద్యార్థులు అందరూ కలిసి రూ.34,300/- సేకరించిన నగదును మృతుని భార్య శైలజ, పిల్లలు సిరి చందన, మనీష్విని కి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ...ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆదరాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. మిత్రుడు స్వామి కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలం నాగారం గ్రామంలోని పొట్టిగుట్టపై ఉన్న కాషాయపు జెండాను తొలగించినందుకు నిరసనగా బీజేపీ,హిందూ ఐక్య సంఘాలు నాగారంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.నాగారంలోని పొట్టిగుట్టపై హిందూ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో కొన్నేళ్ళ క్రితం కాషాయ జెండాను ఏర్పాటు చేసుకుని అక్కడ యోగా సాధనతో పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేసుకుంటారు .పంచాయతీ కార్యదర్శి ఎండీ అప్సానా ఈ నెల 20 న పంచాయతీ సిబ్బందితో తొలగించింది.గమనించిన స్థానికులు హిందూ ఐక్య సంఘాల సభ్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై అధికారులు విచారణ చేపట్టి పంచాయతీ కార్యదర్శిని వెంటనే విధుల నుండి తొలగించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంతో పాటు,పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ,జిల్లా కార్యదర్శి సురేందర్ రావు,జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం, నాయకులు సురేష్, రవి, తిరుపతి, జితేందర్ రెడ్డి,పర్శరాములు,మోహన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డిని పరామర్శించిన నాయకులు.

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి మాతృమూర్తి రాధమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. కాగా మంగళవారం వారి స్వగ్రామం మిర్జంపేట లో రాధమ్మ ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని తెలిపారు. రామిడి తిరుపతిరెడ్డి తో పాటు తమ సోదరులను పరామర్శించిన వారిలో కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సింగిల్ విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజుల వేన సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, ముత్తారం మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెపు జనార్దన్ రెడ్డి, నాయకులు ఈద సత్యనారాయణ రెడ్డి, దొంకెన మొగిలి, పనాస మల్లయ్య, పో శాలా సదానందం గౌడ్, సిరికొండ కొమురయ్య, మొగిలి సదానందం, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, ఆయా పార్టీల నాయకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి.

## - ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి పనులు విషయంలో నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు. మంగళవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో రేవంత్ రెడ్డిని కలిసి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

# ఆనందోత్సాహాల మధ్య దీపావళి పండుగ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

దీపావళి పండుగ వేడుకలను హుజురాబాద్ డివిజన్ లో సోమ, మంగళవారాలలో ప్రజలు ఆనందోత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం రాత్రి ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి తాటి చెట్టు మట్ట చివరన నిప్పు అంటించి తమ చుట్టూ తిప్పుకున్నారు. సోమవారం నరక చతుర్దశి రోజున తెల్లవారుజామున ఉదయం మహిళలు తలంటు స్నానం చేసి కుటుంబంలోని మగవారికి మంగళహారతులు ఇచ్చారు. అందరూ స్నానాలు చేసిన అనంతరం మిఠాయిలు తిన్నారు. కొంతమంది తమ ఇళ్లలో లక్ష్మీ పూజను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. లక్ష్మీదేవి తమ ఇంట ఉండి తమ కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయాలని వేడుకున్నారు. మంగళవారం కేదారేశ్వర వ్రతాలను ప్రజలు సాంప్రదాయబద్ధంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి జరుపుకున్నారు. వ్రతం అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ప్రజలు తమ ఇళ్ళ ముందు దీపాలను అందంగా ఏర్పాటు చేశారు. మరి కొందరు తమ ఇండ్లకు రంగురంగుల విద్యుత్ దీపాలను అలంకరింపజేశారు. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా టపాకాయలు కాల్చి దీపావళి పండుగ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. దేవాలయాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుజురాబాద్ పట్టణంలో టపాకాయల దుకాణాలను హైస్కూల్



మైదానంలో ఏర్పాటు చేయగా టపాకాయలు కొనుగోలు చేయడానికి వెళ్లడంతో ఆ ప్రాంతం అంతా రద్దీగా మారింది.

## పండగపూట విషాదం...

**- సింగరేణి ఏరియా ఆసుపత్రిలో గర్భంలోనే శిశువు మృతి**

**- బంధువుల ఆందోళన**

**సూర్య-గోదావరిఖని:**

ప్రపంచవ్యాప్తంగా దీపావళి సంబరాలు జరుగుతున్న సమయంలో ఇక్కడ ఓ సింగరేణి కార్మికుడి ఇంట పండగ పూట విషాదం నెలకొంది. తన కూతురిని ప్రసవం కోసం గోదావరిఖని పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చేర్పించగా గర్భంలోనే శిశువు మృతి చెందిన హృదయ విధారకర ఘటనతో ఆందోళనకర వాతావరణం నెలకొంది. ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తూ ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని విఠల్ నగర్ ఏరియా 7ఎల్ఈపి కాలనీకి చెందిన కాంపెల్లి లింగయ్య అనే సింగరేణి కార్మికుడు తన కుమార్తె సుప్రియ కు నెలలు నిండడంతో మొదటి కాన్పు నిమిత్తం పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చేర్పించాడు. ఈ క్రమంలో చికిత్స అందిస్తున్న వైద్యులు గర్భంలోనే శిశువు మృతి చెందినట్లు చెప్పడంతో ఒక్కసారిగా కోపోద్రిక్తులైన కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేశానికి, ఆవేదనకు గురయ్యారు. గర్భంలోనే శిశువు మృతి చెందడం ముమ్మాటికి ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకోవడంతో పోలీసులు, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది ఆసుపత్రికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు.

## మానేరు వాగులో అక్రమ ఇసుక తవ్వకాలు

**- రెండు ట్రాక్టర్లు సీజ్... కేసు నమోదు**

**- ఎస్ఐ ఆవుల తిరుపతి**

**సూర్య, వీణవంక**

మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ఈ సంఘటన వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి మానేరు వాగు ప్రాంతంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.... పోతిరెడ్డిపల్లి మానేరు వాగు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో ఎస్ఐ ఆవుల తిరుపతి తమ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో టిఎస్ 02 ఈఆర్ 8863, టిఎస్ 02 యుసి 1597 నంబర్లు గల రెండు ట్రాక్టర్లను అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని, ట్రాక్టర్లను వెంటనే స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే ఈ ట్రాక్టర్ల యజమానులైన పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పైడిపల్లి శ్రీకాంత్ (రాజయ్య కుమారుడు), తిప్పని సంతోష్ (మల్లయ్య కుమారుడు) లపై అక్రమ ఇసుక రవాణా చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే విధంగా అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ట్రాక్టర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## నూతన కమిటి ఎన్నిక

**సూర్య, వీణవంక**

శ్రీ వెంకటేశ్వర కళాబృందం భజన మండలి వీణవంక గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాయిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా దాసరపు సమ్మయ్య, కార్యదర్శిగా వేముల దామోదర్, ముఖ్య సలహాదారులుగా దుర్గయ్య, సభ్యులు దాసారపు రాజు, రాయిశెట్టి కొమురయ్య, దాసరపు రాజు(డప్పు), బత్తిని నరేష్, సముద్రాల దామోదర్, బొమ్మ శంకర్, కుచనపెల్లి గణేష్ లు ఎన్నికైనట్లు వీణవంక శ్రీ వెంకటేశ్వర కళాబృందం వారు తెలిపారు.

## శంకరపట్నం మండలంలో దీపావళి హంగామా

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని గ్రామాలు దీపావళి పండుగ ఉత్సాహంతో మునిగి తేలాయి. పల్లెలు మొత్తం దీపాల వెలుగుతో మెరిసిపోతుండగా, కొత్తగా వివాహమైన జంటలు బంధువుల మధ్య ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. గ్రామ వీధులు రంగురంగుల దీపాలతో, ఇళ్ల ప్రాంగణాలు సుగంధ పుష్పాలతో అలరారుతూ పండుగ సౌందర్యాన్ని పెంపొందించాయి. లక్ష్మీదేవి పూజలతో ప్రారంభమైన వేడుకలు రాత్రి వరకు సాగి స్వీట్లు, పటాఖుల కాంతులు వాతావరణాన్ని ఉత్సాహభరితం చేశాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కలిసి పూజల్లో పాల్గొని, పరస్పరం శుభాకాంక్షలు పంచుకున్నారు. పిల్లలు కొత్త బట్టలతో, పెద్దలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రదోషకాలంలో ప్రత్యేక పూజలు, దానధర్మాలు గ్రామీణ సంప్రదాయాన్ని మరింత చాటిచెప్పాయి. పల్లెలో ప్రతి ఇల్లు దీపాలతో ప్రకాశవంతమై, ఆనంద కిలకిలాలు మారుమ్రోగాయి. చెడుపై మంచి విజయానికి ప్రతీకగా ఈ పండుగ శాంతి, సౌభ్రాతృత్వం, సమృద్ధికి సంకేతంగా నిలిచింది. శంకరపట్నం మండలం మొత్తం ఈ దీపావళి సందర్భంగా వెలుగుల హారతిలో సాంప్రదాయ సోయగంతో మెరిసిపోయింది

## తేనెటీగల దాడిలో నలుగురికి గాయాలు

**- దహన సంస్కారాల వద్ద అపశ్రుతి**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ?చల్లూరు గ్రామానికి చెందిన కల్వల చంద్రయ్య అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన దహన సంస్కారాలు నిర్వహిస్తుండగా తేనెటీగల దాడి జరిగింది. ఈ ఘటనలో మృతుడి కుటుంబ సభ్యులతో పాటు నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ?కల్వల సమ్మయ్య (45) – మృతుడి కొడుకు, ?కల్వల సమ్మక్క (40) – కోడలు, ?కల్వల మహేష్ (25) – మనవడు, ?కొమ్మగాళ్ల నాంపల్లి (48) – అల్లుడు ?తీవ్ర గాయాలపాలైన వీరిని వెంటనే 108 అంబులెన్స్‌లో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీణవంక 108 వాహనం ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటి) ఐలవేణి కుమారస్వామి, పైలట్ చిలుమల దేవయ్య ఘటన స్థలంలోనే వారికి అత్యవసర ప్రథమ చికిత్స అందించిన అనంతరం ఆసుపత్రికి తరలించారు.

## అడాష్ట స్కూల్లో సిపిఆర్ పై శిక్షణ సెషన్

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని అడష్ట ప్లే అండ్ ప్రైమరీ ఇంగ్లీష్ స్కూల్లో సీపీఆర్ (కార్డియోపల్మోనరి రిససిటేషన్) పై ఉపాధ్యాయులకు శిక్షణ సెషన్ నిర్వహించారు. ఈ సెషన్ కు అడష్ట చైర్మన్ డాక్టర్ ముద్దం నరేంద్ర గౌడ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ప్రాణాలను రక్షించే అత్యవసర ప్రతిస్పందన నైపుణ్యాల ప్రాముఖ్యతను డాక్టర్ నరేంద్ర గౌడ్ వివరించారు. సీపీఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడష్ట హెచ్ ఎం, టీచర్స్, సిబ్బంది పాల్గొన్నారు.



## చెట్టుపై నుండి కిందపడి యువకుడు మృతి

**సూర్య కరీంనగర్**

తీగలగుట్టపల్లి గ్రామం సరస్వతి నగర్‌కు చెందిన పాకాల కోమల్ రెడ్డి అనే యువకుడు దీపావళి పండుగ సందర్భంగా మామిడాకులు తెంపేందుకు చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన అతడిని స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## సీఈఐఆర్ సాయంతో పోగొట్టుకున్న ఫోన్ రికవరీ

**సూర్య కరీంనగర్**



గత సెప్టెంబర్ 23వ తేదీన బొమ్మకల్ హాస్టల్ పరిధిలో లక్ష్మీ నరసింహ అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్న విషయం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సాంకేతిక సహకారంతో విచారణ చేపట్టారు. సీఈఐఆర్ టెక్నాలజీ సాయంతో ఫోన్ నల్గొండ జిల్లా పరిధిలో ఉన్నట్లు గుర్తించగా, అక్కడి నుంచి రికవరీ చేయడం జరిగింది. మంగళవారం రోజు రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి ఆ ఫోన్‌ను యజమాని లక్ష్మీ నరసింహకి స్వయంగా అందజేశారు. ఫోన్ రికవరీలో ప్రత్యేక కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ నిరంజన్ రెడ్డి అభినందించారు.

## కరీంనగర్ రూరల్ పోలీసుల దాడిలో అక్రమ ఇసుక రవాణా పట్టివేత

**సూర్య కరీంనగర్**



బొమ్మకల్, నగునూరు ప్రాంతాల్లో పోలీసులు అక్రమ ఇసుక రవాణాపై దాడులు నిర్వహించారు. బొమ్మకల్ గ్రామానికి చెందిన గన్ను రాకేష్ రెడ్డి, పోగుల సంపత్ అనువారు తమ ట్రాక్టర్%–%ట్రైలర్లలో మానేరు నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తుండగా రూరల్ పోలీసులు పట్టుకున్నారు. అలాగే ఒల్లేపు అజయ్ అనే వ్యక్తి నగునూరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా నగునూరు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై కేసులు నమోదు చేసి, తదుపరి చర్యల కోసం కోర్టుకు పంపినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరిస్తూ %–% "గతంలో అక్రమ ఇసుక రవాణా చేసిన వారు మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడితే వారి ట్రాక్టర్లను సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేయడమే కాకుండా, వారిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తాం" అని పేర్కొన్నారు.

## పోలీసుల అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**- ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం**

**- గంగాధర ఎస్సై వంశీకృష్ణ**

**సూర్య గంగాధర**



పోలీసుల త్యాగాలు మరువలేనివని గంగాధర ఎస్సై వంశీకృష్ణ అన్నారు. పోలీసుల అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని విధి నిర్వహణలో భాగంగా 2008 సంవత్సరం విజయనగరం జిల్లా బలిమెలలో జరిగిన నక్సలైట్ల దాడిలో ప్రాణాలు కోల్పోయిన గంగాధర మండలానికి చెందిన గుజ్జేటి మహేష్ కి పోలిస్ స్టేషన్ ఆవరణలో నివాళులు అర్పించారు. ఎంపీడీఓ, ఎమ్మార్వో, మహేష్ కుటుంబ సభ్యులు పోలీస్ సిబ్బంది నివాళులు అర్పించడం జరిగింది మరియు మహేష్ కుటుంబ సభ్యులను సత్కరించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో అమరుల కుటుంబాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**సూర్య, వీణవంక**

అతిథి బిల్డర్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా వీణవంకలోని అతని వీరాభిమానులు ఎండి. నయీమ్ పాషా, శ్రీపతి రాజుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొమ్మిడి రాకేష్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఈ యొక్క కార్యక్రమం చేయడం చాలా సంతోషకరమని, ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతున్ని కోరుకున్నామని తెలిపారు. ఆపదలో ఉన్నానంటే నేనున్నానంటూ సహాయం చేసే మహోన్నతమైన వ్యక్తి రాకేష్ రెడ్డి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి. నయీమ్ పాషా, శ్రీపతి రాజు, కూచనపల్లి కుమారస్వామి, గిరవేన సంపత్, గెల్లు రాకేష్, గిరవేనా రంజిత్, బొడ్డుపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అమరవీరుల త్యాగాలు చిరస్మనీయం

## - కరీంనగర్ రూరల్ ఏసిపి : విజయ్ కుమార్

**సూర్య - మానకొండూర్ :**
మానకొండూర్ నిర్వహించిన పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకల్లో కరీంనగర్ సీపీ గౌస్ ఆలం పాల్గొన్నారు. తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్, మానకొండూర్ సిఐ బి. సంజీవ్, ఎస్సై స్వాతి, స్థానిక పోలీసులు తదితరులతో కలిసి మంగళవారం సీపీ గౌస్ ఆలం మానకొండూరులోని ఎస్సై ఉండింటి సంజీవ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతోందని కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాన్ని స్మరించుకొని, వారి



కుటుంబాలకు సానుభూతిని, సహకారాన్ని అందించి, వారికి ఘనమైన నివాళులు అర్పించడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశ్య అన్నారు. వరంగల్ జిల్లా మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తూ, మావోయిస్టుతో ముఖాముఖి తలబడి నక్సల్ తూటాలకు బలైన అమరుడైన మానకొండూరు చెందిన ఎస్సై ఉండింటి సంజీవ్ సేవలను కొనియాడారు. దండెత్తి వచ్చే శత్రువులను తరిమికొట్టి దేశాన్ని కాపాడేది సైనిక జవాను అయితే అంతర్గత శత్రువుల కుయుక్తులను తిప్పి కొట్టి శాంతి భద్రతల కోసం సదా ముందుండి నిరంతరం శ్రమించే వ్యక్తిలు పోలీసులు అన్నారు. ప్రజలు కూడా వారి కర్తవ్యం గా భావించి పోలీసులకు సహకరిస్తూ సమాజ అభివృద్ధిలో తమ వంతుగా తోడ్పాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, ఉండింటి శంకరయ్య, పిట్టల మధు, ఇస్కుల ఆంజనేయులు, పిండి సందీప్, నెల్లి శంకర్, రాజు, రఘు, ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శాంతియుత సమాజ నిర్మాణమే పోలీసుల లక్ష్యం

## - సమాజానికి పోలీసుల సేవలు చిరస్మరనీయం - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
శాంతియుత సమాజ నిర్మాణమే లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తూ ఎందరో పోలీసులు అమరులయ్యారని వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ ప్రతీయేటా అక్టోబర్ 21న పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుటున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు.



మంగళవారం పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డేను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం సమాజంలో శాంతియుతంగా, ప్రశాంతంగా జీవిస్తున్నామంటే బోర్డర్స్‌లో పనిచేస్తున్న సైనికులు గాని, సమాజంలో 24 గంటల పనిచేస్తున్న పోలీసు వారే కారణమన్నారు. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ



వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు, సీఐ లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

## -చిత్తశుద్ధి, నీతి, నిజాయితీతో పోలీసులు పని చేయాలి -రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని:**
సంఘవిద్రోహశక్తుల నుండి ప్రజలను రక్షించే క్రమంలో, నేరాలను అణచివేసేటప్పుడు, ఇతర విపత్తు సమయాల్లో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద ఆయన పోలీసు అమరులకు నివాళి ఘటించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదువుతూ వారికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్, ఆర్జీ-జిఎం డి.లలిత్ కూమార్, ఎన్టీపీసీ, ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ర చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.







ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతీ, నీజాయితీతో పనిచేయాలని, పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లో ఉంటారని అన్నారు. అసువులు బాసిన పోలీసు అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనపై ఉందని, వారికి ఎలాంటి సమస్య ఉన్న వారికి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు ఉంటాయని సీపీ భరోసా ఇచ్చారు.

# ఒకసారి ఇటు లుక్ వేయండి..... సార్...!?

## - పోలీసులకు ప్రజల వినతి

**సూర్య, హుజురాబాద్**
హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రజలు సంచరించే ప్రాంతాలలో ఇటీవల అసాంఘిక కార్యకలాపాలు పెరిగాయని.... ఒక్కసారి వాటి వైపు చూడాలని, పోలీసులను ప్రజలు కోరుతున్నారు. హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, మోడల్ చెరువు కట్ట, బతుకమ్మ సౌళ్ల వద్ద, గుండ్ల చెరువు కట్టపై రాత్రి వేళల్లో పలువురు బహిరంగంగా మద్యం సేవిస్తున్నారని, పోలీసులు గస్తీ పెంచితే మరోసారి హైస్కూల్, కాలేజీ మైదానాల్లో ఇలాంటి సంఘటనలు జరగవని ప్రజలు కోరుతున్నారు. హైస్కూల్ మైదానానికి నూతనంగా గేట్లు ఏర్పాటు చేసిన వాటికి తాళాలు వేయకపోవడంతో మద్యం బాబులు యదేచ్ఛగా వస్తున్నారని, కొంత మంది యువకులు మద్యం సేవించి వాహానాల పై అతివేగంగా త్రిబుల్ రైడింగ్ చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, ఇలాంటి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# సూర్య కథనానికి " స్పందన

**సూర్య, వీణవంక**
వ్యర్థాల కుప్పగా చెరువు కట్ట అనే శీర్షికన ' సూర్య దినపత్రికలో ' సోమవారం ప్రచురితమైన వార్తకు స్పందన లభించింది. వీణవంక మండలం వల్భాపూర్ గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వెంటనే సిబ్బందిని పంపించి అక్కడున్న వ్యర్థాలను, చెత్తాచెదారాలను శుభ్రం చేయించారు. దీంతో గ్రామవాసులు సూర్య దినపత్రికకు, గ్రామపంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.



సూర్య ఎఫెక్ట్

# పురుగుల మందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, చొప్పదండి**
చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన పిట్టల లచ్చయ్య (49) పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ ఐ నరేష్ రెడ్డి తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాలు ప్రకారం లచ్చయ్య కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 16న మద్యం సేవించి తాగిన మత్తులో జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుండి చికిత్స పొందుతు ఆదివారం రాత్రి మరణించినట్లు తెలిపారు. మృతుని భార్య రాజేశ్వరి ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.





# అందంగా..... డివైడర్లు

**సూర్య, హుజురాబాద్**
హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్డు, కరీంనగర్ రోడ్డు, వరంగల్ రోడ్డు లలో డివైడర్ల మధ్య ఏర్పాటు చేసిన చెట్లను అందంగా మున్సిపాలిటి సిబ్బంది తయారు చేయడంతో పట్టణానికి కొత్త అందం వచ్చినట్లు అయింది. మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డివైడర్ల మధ్య ఉన్న చెట్లను అందంగా చేయడంతో చూపరులను ఆకట్టుకుంటుంది.

# ఆదివాసి గ్రామాల ఇండ్ల నిర్మాణం పై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలి

**- మంత్రి అడ్లూరి తొలి సంతకం జగన్నాథ్ పూర్ బ్రిడ్జి మంజూరు పైనే**

**- జగన్నాథ్ పూర్,బోర్నపల్లి బ్రిడ్జికి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు**

**- దండారి వేడుకల్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి వెల్లడి**



**సూర్య,రాయికల**

ఆదివాసి గ్రామాల ఇండ్ల నిర్మాణం పై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలనీ, జగన్నాథపూర్, బోర్నపల్లి వంతెన నిర్మాణం గిరిజనుల దశాబ్ద కల అని మంత్రి అడ్లూరి దృష్టికి తీసుకెళ్లగా అడ్లూరి మంత్రిగా బాధ్యతలు చేపట్టి వెంటనే జగన్నాథ్ పూర్,బోర్నపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జి మంజూరు పైనే తొలి సంతకం చేశారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్ గిరిజన గ్రామంలో దీపావళి దండారి గుస్సాడీ వేడుకలకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆదివాసులు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే ఆరాధ్య దేవత 'ఏత్మాసార్ పేన్' పేరిట చేసే ప్రత్యేక పూజోత్సవం,డప్పుల దరువు,గజ్జెల మోత, గుస్సాడీలు వేసే స్టెప్పులు,ఒకవైపు కోలాట నృత్యాలు,మరోవైపు గోండి పాటల నృత్యం,హాస్యనాటికల ప్రదర్శనలతో అతిథులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఇంటి నిర్మాణం చేపట్టేలా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు .వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసీలకు పట్టాలు ఇప్పించేందుకు తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు.జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో ఆంగ్లేయుల గుండెల్లో వణుకు పుట్టించిన నాయకుడు కొమురం భీం అని, ఆయన పోరాటం స్ఫూర్తిదాయక మన్నారు.జగిత్యాల నియోజక వర్గంలోని బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేశారని బోర్నపల్లి,కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించానని తెలిపారు.రాయికల్ మండలం జగన్నాథపూర్,బోర్నపల్లి గ్రామాలను కలుపుతూ వంతెన నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి అడ్లూరికి వినతి పత్రం అందించగా బ్రిడ్జ్,రహదారి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరుకు జీ ఓ 207 ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం 8 సంవత్సరాల క్రితం బ్రిడ్జ్ నిర్మిస్తానని హామీ ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం అన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితోపాటు,మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు శిడెం భీం,బీర్ సాబ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు కొయ్యేడి మహిపాల్,కోడిపెల్లి ఆంజనేయులు, పరచా శంకర్, , మారుతీ, సచిన్,తలారి రాజేష్,బాపురపు రాజీవ్,బత్తిని నాగరాజు,ఉప్పు లక్ష్మణ్,రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**- పెన్షనర్ల ఆధ్వర్యంలో దీపావళి సమ్మేళనం.**

**సూర్య జగిత్యాల అర్బన్**



పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం ఇంకా జాప్యం చేయక వెంటనే పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో దీపావళి సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షనరీ ప్రయోజనాలు అందక కొందరు అనారోగ్యం బారిన పడుతున్నారని, మరి కొందరు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన దీపావళి సమ్మేళనంలో తెలంగాణ పండుగలు -సంప్రదాయాలపై టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ప్రసంగించారు. అనంతరం జిల్లా లో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 12 మంది రిటైర్డ్ ఉద్యోగులకు దీపావళి పురస్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో టీ పెన్షనర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు వెల్ ముల ప్రకాష్ రావు, సత్యనారాయణ,ఎం. డీ. యా కూబ్, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు మురళి, రాయికల్ అధ్యక్షులు వై. వేణు గోపాల్ రావు, మల్యాల అధ్యక్షులు ఎం. డీ.యా కూబ్, కార్యదర్శి వీరారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయుడి ని అభినందించిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గొల్లపల్లి మండల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాఘవపట్నంలో జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న డి.మల్లేష్ బాటని విభాగం లో ఇథనోమిడిసినల్ ప్లాంట్స్ పై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జిల్లా విద్యాధికారి రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్ పాల్గొన్నారు

## మంచి మిత్రున్ని కోల్పోవడం బాధాకరం

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**సూర్య గంగాధర**



గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామానికి చెందిన విన్నర్ స్కూల్ కరస్పాడెంట్ తుర్రికొండ మల్లయ్య మరణం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామ సమీపంలో కరీంనగర్ - జగిత్యాల ప్రధాన రహదారి పై ఆక్సిడెంట్ లో చనిపోవడం చాలా బాధాకరం అన్నారు. ఎంతో మందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన మల్లయ్య మన మధ్యలో లేకపోవడం, నమ్మలేక పోతున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మకు శాంతి కలిగి ఉండాలని మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

## విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఎస్.ఐ సుభాన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన మహనీయుడు ఎస్ఐ అబ్దుల్ సుభాన్ అని కమాన్ పూర్ ఎస్.ఐ కొట్టే ప్రసాద్ అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఎన్నికల సమయంలో తాడిచర్ల మండలం కొయ్యూరు మండలం లో 1993 జూన్ 14 ఎడ్లపల్లి వైపు ట్రాక్టర్ పై వెళ్తుండగా నక్సల్స్ పేల్చిన బాంబ్ బ్లాస్టింగ్ లో అబ్దుల్ సుభాన్ అసువులు బాసారు. పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మంగళవారం పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ముందు గల దివంగత ఎస్.ఐ ఎం.ఏ. సుభాన్ విగ్రహానికి కమాన్ పూర్ ఎస్.ఐ కొట్టే ప్రసాద్ తో పాటు పోలీస్ సిబ్బంది, అమరవీరుడు సుభాన్ కుటుంబ సభ్యులు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ రహీమ్, ఖలీల్, హెడ్ కానిస్టేబుల్ బాబు, పోలీస్ సిబ్బంది, సుభాన్ కుటుంబ సభ్యులు ఇర్ఫాన్ అరిషియా, అంజుమ్, ఆఫ్రా, ఫర్హాన్, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల త్రిశక్తి మాత దేవాలయంలో లక్ష్మి కటాక్ష హోమం

**సూర్య కోరుట్ల టౌన్.**



కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో లక్ష్మి కటాక్ష హోమం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీకటాక్ష హోమం అనేది సంపద శ్రేయస్సు సమృద్ధిని పొందడానికి శ్రీ లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవడానికి చేసే ఒక పూజా కార్యక్రమమని,ఈ హోమానికి వివిధ రకాల మంత్రాలు తామరపూలు నాణేలు వంటి వాటిని ఉపయోగిస్తారు.ఈ హోమం ద్వారా వ్యాపార అభివృద్ధి ధనలాభం ఇంటిలో సంపద వృద్ధి వంటి ప్రయోజనాలు కలుగుతాయని భక్తులు నమ్ముతారు.లక్ష్మి కటాక్ష హోమం యొక్క ముఖ్య ఉద్దేశాలు సంపద శ్రేయస్సు భౌతిక సంపద శ్రేయస్సు సమృద్ధిని జీవితంలోకి ఆకర్షించడం వ్యాపార అభివృద్ధి వ్యాపారులు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ధన లోటు లేకుండా ఉండటానికి ఈ హోమం జరుపుకుంటారు.లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందడం ఆమె ఆశీర్వాదం కోసం ఇలాంటి హోమం నిర్వహిస్తుంటారు.పూజా పద్ధతులు మంత్ర పఠనం లక్ష్మీ కటాక్ష మంత్రాన్ని జపించడం తర్పణ హోమం చేయడం తామరపూలతో పూజ లక్ష్మీదేవిని తామరపూలతో పూజించడం లేదా నేతిలో ముంచిన తామరపూలను హోమంలో వేయడం వంటివి చేయవచ్చు108 రూపాయి నాణేలతో లక్ష్మీదేవిని అలంకరించడం లేదా పూజించడం వంటివి చేస్తారు ప్రసాదంగా పూలు,స్వీట్లను సమర్పించాలి.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్,ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్,ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్,సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్,కోశాధికారి అడువాల ప్రభాకర్,కార్యవర్గ సభ్యులు కటుకం రాజశేఖర్,గాజుల రమేష్,అనుమల్ల శంకర్,చింత లక్ష్మీనారాయణ,తాటిపాముల శ్రీనివాస్,దొంతుల నాగరాజు,సిరిపురం రాజ్ కుమార్,ఓలేపు దేవరాజం,లక్కంపల్లి విజయ్,తాటిపాముల మణికంఠ,మిట్టపల్లి రాకేష్ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో అన్నదాత అరిగోస

**కొడిమ్యాల**



అకాల వర్షాలతో ఏటా అన్నదాతలు అరిగోస పడుతున్నారు కొడిమ్యాల మండల కేంద్రంలో సోమవారం ఉదయం ఐదు గంటల నుండి అరుగంటల వరకు మళ్ళీ మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో అకాల వర్షం కురవగా ధాన్యం కొనుగోలు కేద్రాల్లో వరి ధాన్యం తడిసి అన్నదాతలు అరిగోసలు పడుతున్నారు. తగినన్ని టార్పాలిన్ కవర్లు లేక గోసపడుతున్నారు. కోతకు వచ్చిన పొలాలు వర్షానికి నెలకొరగగా. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి తెచ్చిన ధాన్యం తడిసి పోవడంతో కన్నీటి పర్యంతం అయ్యారు రైతులకు ఎలాంటి నష్టం జరగక ముందే కొనుగోలు ప్రారంభించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా

**- FBAT రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బైరి విజయ్ కుమార్**

**సూర్య కోరుట్ల టౌన్**




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని ఫెడరేషన్ అఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బైరి విజయ్ కుమార్ అన్నారు. హైదరాబాద్,నాంపల్లి క్రిమినల్ కోర్ట్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ ఫెడరేషన్ ఎన్నికలలో కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా మంగళ వారం కోరుట్ల పట్టణ విలేకరులతో బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ న్యాయవాదుల ఐక్యత,న్యాయ వ్యవస్థ బలోపేతానికి, రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని వెల్లడించారు. తన విజయానికి సహకారించిన తెలంగాణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు,సభ్యులు,సహచర న్యాయవాదులకు ఫెడరేషన్ అఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బైరి విజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి రైతు పాడి గేదెలను పెంచుకోవాలి

**- కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం భూక్య తాండ బావు సింగ్ నాయక్ తండ కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు మహిళా పాల ఉత్పత్తి దారులతో ఆవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. పాల ఉత్పత్తి దారులకు పాలక్యాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతి రైతు పాడి గేదెలను పెంచుకోవాలని పాలన ఉత్పత్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భారతి శ్రీ రామ్ నాయక్ ,మంజుల ,వీర్నపల్లి డైరీ మాజీ డైరెక్టర్ లింబాద్రి, సూపర్వైజర్ నాగరాజు, మేనేజర్ రవీందర్ ,అసిస్టెంట్ మేనేజర్ రాజిరెడ్డి, లింగమూర్తి, తండ పాల ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు జిల్లా మహాసభ కరపత్రం ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

అక్టోబర్ 29 30 తేదీలలో సిరిసిల్లలో జరిగే సిఐటియు నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. బి.వై. నగర్ లోని కామ్రేడ్.. అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అక్టోబర్ 29,30 తేదీలలో సిరిసిల్లలో జరిగే మహాసభల నిర్వహణ,ప్రచార ఏర్పాట్లు,నిధి వసూలు తదితర అంశాలపై చర్చించడం జరిగింది. సమావేశం అనంతరం జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఎగమంటి ఎల్లారెడ్డి,కోడం రమణ మాట్లాడుతూ జిల్లాలో కార్మిక వర్గం,కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యలు అదేవిధంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక



వ్యతిరేక విధానాలపై, పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పక్షాన నిలబడి అనేక సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ కార్మికుల హక్కులను కాపాడుతున్న ఏకైక సంఘం సిఐటియు అని అన్నారు.అటువంటి సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా 4 వ మహాసభలు అక్టోబర్ 29,30 తేదీలలో రెండు రోజులపాటు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఇట్టి మహాసభల సందర్భంగా కార్మిక వర్గ ఐక్యతను చాటే విధంగా వేలాదిమంది కార్మికులతో భారీ ర్యాలీ - ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించి భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇట్టి మహాసభలకు సిఐటియు రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని తెలిపారు.ఇట్టి మహాసభలలో గత మహాసభ నుండి ఇప్పటివరకు మూడు సంవత్సరాల కాలంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేసిన పోరాటాలు ఉద్యమాలను సమీక్షించుకొని రాబోయే రోజుల్లో భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందించుకొని నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని ఇట్టి మహాసభలలో జిల్లాలోని పవర్లూమ్ కార్మికులు, బీడీ కార్మికులు,హమాలీ కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ మున్సిపల్,ఆశా, అంగన్వాడి,మధ్యాహ్న భోజన,హాస్పిటల్ ఇతర అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ మూషం రమేష్,గుర్రం అశోక్,అన్నల్దాస్ గణేష్ , గురజాల శ్రీధర్,సూరం పద్మ పాల్గొన్నారు.



## విబి ఫౌండేషన్‌కు చేరిన అనాథ వృద్ధురాలు...

**- అప్పగించిన కరీంనగర్ రూరల్ పోలీసులు**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రి సమీపంలో గత కొంతకాలంగా ఎండ, వాన, చలికి ఇబ్బందులు పడుతూ రోడ్డుపైనే ఉంటున్న ఓ అనాథ వృద్ధురాలిని కరీంనగర్ రూరల్ పోలీసులు చేరదీసి వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధాశ్రమం (వీబీ ఫౌండేషన్)కు మంగళవారం అప్పగించారు. వివరాల్లోకెళితే... ఓ 70 ఏళ్ల వృద్ధురాలు గత కొంత కాలంగా భిక్షాటన చేస్తూ కరీంనగర్‌లో రోడ్డుపక్కనే జీవిస్తోంది. ఇటీవల అనారోగ్యం భారినపడింది. ఏ భాష మాట్లాడుతుందో కూడా తెలియని సదరు వృద్ధురాలిని గమనించిన రూరల్ పోలీసులు మొదట పోలీసు స్టేషన్‌కు తరలించారు. రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి సహకారంతో అక్కడి నుంచి వీబీ ఫౌండేషన్ నిర్వాహకుడు సీపెల్లి వీరమాధవ్‌కు అప్పగించారు. గత 22 ఏళ్లుగా అనాథ వృద్ధుల కోసం ఆశ్రమం నడిపిస్తూ దిక్కులేని అనాథలకు పెద్దదిక్కుగా మారుతున్న వీరమాధవ్‌ను సీఐ నిరంజన్‌రెడ్డి, పోలీసు సిబ్బంది అభినందించారు.

## ఆదివాసిగూడలలో దండారి ఉత్సవాలు

**సూర్య జిర్నూర్**

బీర్పూర్ మండలంలోని మంగేలా గోండుగూడెం గ్రామంలో దండారి (గుస్సాడి ) ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గూడెం ఆదివాసులందరూ దీపావళికి ముందు పది రోజులు జరుపుకునే ఈ పండుగను దీపావళి పండగతో ముగిస్తారు. ఆదివాసులకు ఇది పెద్ద పండుగ ఈ సంవత్సరం నిర్మల్ జిల్లా కడెం మండలం చిట్యాల గ్రామంలో అలాగే మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కాకోబాయి దేవస్థానంలో ఏత్మా సార్ దేవుళ్లను కలుపుకొని పూజలు చేసి మొక్కుతార్వు. అనంతరం దండారి బృందం రాత్రంతా కోలాటం గుస్సాడి నృత్యం చేసి ఇంటికి వచ్చి ఊరి వాళ్ళందరికీ భోజనాలు పెట్టి ఈ దండారి ఉత్సవాలు ముగిస్తారు.ఈ కార్యక్రమంలోగ్రామ పటేల్ పెంద్రం జలపతి, గ్రామ పూజారి ఆర్క భీము, పేంద్రం సీతారాం, పూర్కా రామచందర్, చిక్రం భీమ్రావు, తొడసం రాజు, మండాటి రాంబాబు, చిక్రం శ్రీనివాస్, తొడసం మనుకు, మండాటి జలపతి, పేంద్రం రాకేష్, మడవి తిరుపతి. గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.



## ఐఇడి డిజిఎం చంద్రశేఖర్ సేవలు మరువలేనివి

**సూర్య సెంటినరీ కాలనీ**



ఐఈడీ డిజిఎం కాలెపు చంద్రశేఖర్ సేవలు మరువలేనివని ఏపిఏ జిఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం జిఎం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ఐఇడి విభాగం డిజిఎం గా విధులు నిర్వహిస్తున్న కాలెపు చంద్రశేఖర్ రామగుండం-2 ఏరియాకు బదిలీపై వెళుతున్న సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సి. హెచ్. వెంకట రమణ, ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఏరియాలో ఐఇడి విభాగం డిజిఎం గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న చంద్రశేఖర్ ఏరియాలో వారు అందించిన సేవలు మరువలేనివని, విధి నిర్వహణలో నీతితో, అంకితభావంతో పని చేసి అందరి మన్ననలు పొందారని, ముందు అదే పనితీరు కనబరిచి మంచి పేరు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖర్ బాబు, కె.యాదయ్య, ఎస్వోటు జిఎంలు ఎం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జంగేటి రాజశేఖర్, ప్రవీణ్ వి పాంటింగ్, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, బి.సుదర్శనం, జనార్ధనరెడ్డి, కాశీ విశ్వేశ్వర రావు, బి.వి.సత్యనారాయణ, షబ్బీరుద్దీన్, ఉదయ భాస్కర్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పోలీస్ అమర వీరులకు ఘన నివాళులు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ తీసి ఘనమైన నివాళులు అర్పించారు.గతంలో వీణవంక మండలంలో అమరులైనటువంటి ఏఎస్ఐ కుమారస్వామి, కానిస్టేబుల్ రామారావు లను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజల శాంతిభద్రతల రక్షణ కోసమే తమ కుటుంబాలను, తమ ప్రాణాలను త్యాగం చేశారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నల్ల కొండాల్ రెడ్డి, అమ్మ ఫౌండేషన్ సభ్యులు దరిపెల్లి మురళి, అనిల్, గోనెల సాయి చరణ్, గంధం సుమన్, తాండ్ర లక్ష్మణ్, పల్లేర్ల కిరణ్, రాయణవేణి(చిన్న) అనిల్, గోనెల అఖిల్, అరవింద్ సాయి, రాజు, శ్రీ వెంకటేశ్వర కళాబృందం వీణవంక కళాకారులు శ్రీనివాస్, సమ్మయ్య, దామోదర్, దుర్గయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## కబ్రిస్తాన్‌కు ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం

**- మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ అజీమ్ మంగళవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిశారు. ఈ సందర్భంగా అజీమ్ గారు కొత్తపల్లి గ్రామంలోని 4 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న Dargah Hazrat Syed Ahmed Shah Wali Rahmatullah Alay , Dargah Hazrat Syed Habeeb Shah Wali Rahmatullah Alay సమీపంలో ఉన్న ముస్లిం కబ్రిస్తాన్‌కు ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ వినతిపత్రం స్వీకరించి, విషయాన్ని సమీక్షించి సానుకూల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, ముస్లిం కమ్యూనిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎలిగేడు లో పోలీస్ సంస్థాన దినోత్సవం

**సూర్య ఎలిగేడు**



మండలం కేంద్రం లోని అంబేద్కర్ చౌక్ లో మంగళవారం కప్పల ప్రవీణ్ ఆధ్వర్యంలో పోలీస్ సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. పోలీస్ అమరవీరులకు ఆత్మ శాంతి చేకూరాలని కొవ్వొత్తుల నివాళులతో ఘన నివాళులు అర్పించారు. అక్టోబర్ 21 న అమరవీరుల స్మారకార్థం వారి ఆత్మ శాంతించాలని ప్రార్థించారు. 1959 లో లడక్ లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైన్యం దాడిలో వీరమరణం పొందిన 10 మంది సి ఆర్ పి ఎఫ్ జవాన్లను స్మరించుకొని గౌరవించడం, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ వారికి తమ వంతుగా నివాళులు అర్పించి సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఐ మధుకర్, కప్పల ప్రవీణ్,రాకేష్, మల్లేష్, శ్రీకాంత్, వంశీ, నాగేంద్ర, తిరుపతి, ఓదెలు, నంబయ్య, శ్రావణ్, సత్యం, నరేందర్, కార్తీక్, శ్రీధర్, బన్ని, శ్రీనివాస్,రమేష్, సంతోష్, నాగరాజు, వెంకటేష్, సచిన్, రాజు, అజయ్, వినోద్, ప్రదీప్, శ్రావణ్, శ్రీనివాస్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ్ పూర్ లో ఘనంగా గోండుల"దండారి" వేడుక

**- గుస్సాడీ నృత్యాలతో అలరించిన ఆదివాసీలు**

**సూర్య,రాయికల్**



అడవి తల్లి వనములో ఆత్మీయ దేవతగా కొలువుదుతున్న ఏత్మ సూర్ పెన్ మాతను కొలుస్తూ రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామంలో ఆదివాసి గోండులు దండారి దివాడి వేడుకలను ఘనంగా నిర్వహించారు.డప్పు దరువుల మధ్య, నెమలి పెంచాలా తొడుగులతో, జంతు చర్మాల వేషధారణతో, మహిళల కోలాట ఆటపాటల మధ్య దండారి వేడుకలు కన్నుల పండుగగా జరిగింది. ఇట్టి వేడుకలకు రాయికల్ మండలం తో పాటు కొమరం భీమ్ జిల్లాకు చెందిన ఆదివాసీలు పెద్ద ఎత్తున తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.ఆది వాసుల ఆరాధ్య దేవం అయిన "ఏత్మ సూర్ పెన్"మాతకు పూజలు చేసి,వారి ఆయుధాలు,వాయిద్యాలకు పూజలు నిర్వహించారు.అనంతరం ఆదివాసులు అంత కలిసి పండగ ను ఘనంగా జరుపుకున్నారు.

## పరామర్శ

**సూర్య చందుర్తి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మాల్యాల గ్రామానికి చెందిన లింగాల భూమయ్య మరణించిగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం రోజున భూమయ్య భౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమం లో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

